

# కనువిప్పు

"లేవే అమ్మా!"

అన్నపూర్ణ లేవలేదు. కనులు తెరవలేదు. అలసిపోయినట్లుగా ముడుచుకున్న పైటచెంగుపై పడుకుంది.

'అమ్మ లేచేట్లు లేదు. అప్పుడే పది దాటిపోయింది. నాన్న వచ్చే వేళయింది. ఇంకా వంట కాలేదు. ఎలానో - ఏమో!' అన్న ధ్యాసతో కమల వంట ప్రయత్నాలు మొదలు పెట్టింది.

అన్నపూర్ణలో ఉడుకుమోతుతనం ఉబికి ఉబికి, కోపం-కసి-పట్టుదలలు ఉధృతం కాజొచ్చాయి.

'తను చేసిన పని తప్పా?......అసలే పెద్ద కుటుంబం. [illegible] నిత్య పోరాటం ఇలా తన పదిహేను ఏండ్ల కాపురంలో మా సంసారం - కష్టంగా సాగుతూ వస్తోంది. ఉన్న ఒక్క బిడ్డను-చెప్పుకొంటే సిగ్గు-కాకినాడలో తన చెల్లెలు దగ్గర ఉంచారు. చూస్తే పిల్ల ఎదుగుతోంది. ఇకముందైనా కలిగినదానిలో కొంచమైనా వెనుక వేసుకోకపోతే ముందుగతేమిటని. అన్న ఆంతర్యంతో-గడిచిన రెండు సంవత్సరాలనుంచి-భర్తకు తెలీకుండా - ఇచ్చిన దినబత్తెంలో కాస్తా కూస్తా మిగిల్చుకొంటూ వస్తోంది. అది పొరపాటేనంటే తప్పా!.... పుష్కరాలు వస్తున్నాయి. కాకినాడనుంచి కమల వస్తుంది. ఎందుకైనా మంచిదని - పోపుల పెట్టెలో దాచిన [illegible] కందిపప్పు డబ్బా అడుగున ఉపయోగించని [illegible] తీసి, మరో చోట ఉంచుదామని-మొత్తం డబ్బును అత్యంత ప్రీతితో లెక్కిస్తూండగా - అకస్మాత్తుగా 'ఆయన' వచ్చారు. డబ్బు కంటబడి నానావిధాల ప్రశ్నలు వేశారు. సాకు చెప్పడంలో తను తడబడిపోయింది. ఆయన ఉగ్రరూపం దాల్చారు. 'ఇందుకేనటే, నేను ఇచ్చిన సొమ్ము ఏం కనిపించదట కాగ. పోనీ వస్తున్న పూటల్లో ఒక్క కానీ అయినా తీయలేదు—ఎవరికి పెడదామనే ఈ దాపరికం. ఇలా ఎంత దాచి ఎవరికి ఇచ్చావు?' అని

నీలం రామారావు

నానామాటలూ అని-తిట్టి-ఆపైన రూపాయలపైన కూడా సొమ్ము-లాక్కొని-తనది తప్పని దెప్పిపొడుస్తుంటే-నిజానికి తను తప్పు చేసేగదా! పడడానికి, మరి తనకు ఎంత బాధ అనిపించింది.

* * *

సోమయాజులు వచ్చారు. స్నానం చేసే వరకే పన్నెండు అయింది.

"మా దేమ్మా! నాన్న వచ్చారు. లేచి అన్నం వడ్డించు."

"ఏమిటే! నీ సాధింపు మరీ జాస్తి అయింది. లేకపోతే మీ తండ్రి వాతలు తింటారా ఏమిటి? నను కోపగా ఎవరూ లేరనేగా-ఉదయం అంతంత మాటలు అంటూంటే. ఏం వంటచేశావుగా—మరి మధ్యాహ్నానికెందుకు?"

లోనికి వస్తున్న సోమయాజులు చెవిన పడ్డాయి ఆమాటలు.

"ఓసేవ్ పూర్ణం! నీ రహస్యం పొక్కిపోయిందనేనా ఆ ఉడుకుమోత్తనం! కమలా! అన్నం నీవే వడ్డించవే. ఇకనుంచి దీనికి ఒక్కపైస దొరకనీయకూడదు. నువ్వు ఉన్నన్నాళ్ళూ ఇంటి పెత్తనం నీదే. మీ అమ్మకు సంపాదన ఎలా వస్తుందో చూస్తా."

అన్నపూర్ణ త్రాచులా లేచింది. కోపం తీరా అణచింది. ఆదరాబాదరా మడికట్టుకుని వడ్డన చేసింది.

సోమయాజులు చిరునవ్వు విసరి విస్తరి ముందు ఉపవిష్టుడయ్యాడు. భార్యను చూశాడు. మడిలో ఎంత అందంగావుంది. మరీ-ఆకోపంలోనూ. పాపం! తను అన్న మాటలకి ఏడ్చినట్టుంది-కళ్ళు ఎర్రబారి ఉబ్బి ఉన్నాయి.

"ఓసేవ్ అన్నం! ఈ పొదుపు సొమ్ము కోసం ఎంత పస్తులున్నావే. కొంపదీసి పప్పూ నూనెగాని మిగిల్చి తినడం చేయలేదుగదా!"

"అన్నం సున్నం. ఇంకా అవండి. నాకేం పిచ్చి లేదనుకున్నారా!" కోపంగానే అంది అన్నపూర్ణ.

అతను భోజనం చేశాడు. తాంబూలము వేసుకుంటూ—"కమలా! ఆ గదిలో పెట్టె ఇలా తీసుకురావే!" భార్యవైపు చిలిపిగా చూస్తూ అన్నాడు.

కమల తీసుకొచ్చింది.

"ఓసేవ్ కమలా! ఇందులో సామాను తీసి పొట్లాలు కటవే. అమ్మాయ్ నీకు తెలుసో లేదో, ఇది మా యోగదీపం అంట. భగవంతుని సృష్టిలో-స్త్రీ దృష్టిలో దీనికి ఎంత విలువ ఉందనుకున్నావు! ఏమే అన్నపూర్ణా! ఏమంటావు? అన్నట్లు దీని విలువగ్రంథ ఏమిటో తెలిస్తే-ఏమా కథ! చెప్పనా! వింటావా!!!" వికలినవ్వు నవ్వుతూ అపహాస్యంగా అన్నాడు.

అన్నపూర్ణ మొహం సాయంకాలపు ఎండలా అయింది భర్తమాటలు విని.

అతను సామాను పెట్టెను తోడాడు. గ్రామంలోకి చొరబడిన సింహాలను గూర్చి గ్రామసింహాలా పరుగులు తీశాయి బొద్దింకలు. "ఇవోనాటే ఈ నాలుగుగదుల బ్యాంకికే అపరగూర్ఖాలు. ఈ బొద్దింకలకి [illegible] తెర్చాకేసా! అప్పుడప్పుడో అందులో నే దాచిపెడుతుంటాయి."

కమల ఫక్కున నవ్వేసింది.

అన్నపూర్ణ-కమలవైపు అపరచండికలా చూసింది.

'నాన్నగారూ! పిన్నిగారి ఇంటి పక్కన ఓ మాష్టారు ఉన్నారండీ! పిల్లలందరూ అతన్ని బొద్దింక మాష్టారూ' అని అంటారు. అది జ్ఞాపకం వచ్చింది" తననవ్వుకు

## డాక్టరు డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండే బ్దను, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College,
(AWM) Jullundur City




**Mrs. A. V N COLLEGE,**
**Visakhapatnam.**

మిసెస్ ఎ.వి.యన్. కళాశాల శతవార్షికోత్సవములు 1960 డిసెంబరులో జరుపుటకు శతవార్షికోత్సవ సంఘము తీర్మానించినది. ఈ యుత్సవముల సంపూర్ణ విజయము కళాశాల పూర్వ విద్యార్థులపై నాధారపడియున్నది. కావున పూర్వ విద్యార్థులందరును తాము (College & High School) చదివిన సంవత్సరములను, ప్రస్తుత వివరములను చిరునామాతోగూడ కళాశాల ప్రిన్సిపాలు గారికి పేక త్వరలో పంపగోరుచున్నాము. ఉత్సవముల వివరములు మీ చిరునామాకు పంపబడును.

పొంగులేటి నరసింగరావు, B.A., B.L.
11-4-1960 | గౌరవ కార్యదర్శి.
విశాఖపట్టణం, | శతవార్షికోత్సవసంఘం





ఆహారం అంటేనే భయమా మీకు?

## హ్యూలెట్స్ మిక్స్చర్

భోజనం తరువాత కల్గే అన్ని రకాల జరరాయాసాలకు చిరమైన నివారణ కల్గించును.

సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A వయినియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3

CJH 834


# ★ కనువిప్పు ★

ఆధారం చూపి అరిగి కమల కిలకిలమని నవ్వింది.

"కమలా! దీపం చమురు – అగ్గిపెట్టె పట్టుకురావే!" వలని నొప్పిపడిలో పడిన సోమయాజులు పెద్దపీటలా బోజు పెట్టి అన్నాడు.

అన్నపూర్ణ దీనికన్నట్టు చురచుర చూచింది.

వరండాపై చిలకరించిన పన్నీరులా– ఆ పెట్టెపై కాసినాను చల్లాడు అగ్గిపుల్ల రంగడీసి ముట్టించాడు. అది కాలిపోతుంది.

అన్నపూర్ణ కళ్ళల్లో కన్నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

మానసంతో భర్తను చూచింది– 'ఇది న్యాయమేనా' అన్నట్టు.

కొంటెగా నవ్వుతూ భార్యను చూచాడు 'పొగరు అణిగిందా' అన్నట్టు.

వాళ్ళిద్దర్నీ చూచింది కమల–'బలేవాళ్ళు మీరు' అన్నట్టు.

మరునాడు సోమయాజులు రేవుకు వెడుతూ కమలకు డబ్బులు ఇచ్చాడు–మిగిలినవి యిచ్చి లెక్కలు చూపాలని చెప్పి. ఆనాటినుంచి ఇంట్లోకి కావలసిన సరుకులను తెస్తూ–అయిన ఖర్చులకు లెక్కా సహితంగా వివరించి–మిగిలిన డబ్బులు తండ్రికి యిచ్చేది.

కూతురు పెత్తందారీ చేయటం తనకే బాగనిపించింది. ఎలాగైనా కమలను కాకినాడకు పంపేసేయాలని ఆలోచించింది. కాని–పుష్కరాలను గమనించి కబురంపాక–ఎలా? పుష్కరాలు పోయాక అదే పోతుందని సరిపుచ్చుకుంది.

కమల బజారుకు పోయేటప్పుడు–కొట్లో ఉండే కథల పుస్తకంపైకి మనసుపోయేది. ఎప్పుడో చూచింది–మంచిబొమ్మలు ఉంటాయని. అందులోని కథలు చదవాలనే ఉంటుంది. ఎలా! నాన్న కొనరు. ఓ సారి పిన్నిగారి ఇంటిపక్కవాళ్ళు చదువుతూంటే తీరాతను అడిగి తీసుకొస్తుంటే "ఓసి గడుగ్గాయీ! అటువంటి పుస్తకాలు చదవరాదే! ఆడపిల్లవు ఎందుకు విను!" 'బామ్మ' పాతకాలపు మాటలవల్ల చదువలేకపోయింది. కాని అప్పట్నుంచీ చదవాలనే కోరిక కోరికగానే ఉండిపోయింది. పైగా బజారుకు వెడుతూంటే —కొట్లో వేలాడే ఆ పుస్తకాలను చూస్తుంటే ఏమిటో పిచ్చిపట్టినట్లవుతుంది.

* * *

"ఇదేమే కమలా! కూరనిండా మన్ను!"

"కొందండి నాన్నా! పోపు సామాన్ల నిండా దుమ్ముపడిపోతుందండీ! పోపుల పెట్టె లేదు మరి... నేనేంచేసేది..."

'పోనీ మరొక్కడైనా ఖర్చుపెట్టకూడదటే–పైగా ఆ పెట్టే కావాలని పట్టేమిటి? పునః రెండవ బ్యాంకికి ప్రారంభోత్సవం చేయరుగదా! పోనీ" మళ్ళీ కొంటే ఏం కొంప మునుగుతుందా అన్న దిగులుతో అన్నాడు సోమయాజులు. మరునాడు దానికని పైకమిచ్చాడు మళ్ళీ ఓచరంగా–ఆ పెట్టె కమల అనుపాజ్ఞలోనే ఉండాలని–అన్నపూర్ణకు దానిపై సంపూర్ణాధికారం ఉండకూడదని.

అన్నపూర్ణ కూతురును పిలిచింది.

"చూడు కమలా! మొన్నను గోవిందమ్మ కొందే–సీతారాంలది. ఎంచక్కా వుంది. దానిలో చిన్న తాళంకూడాను. చాల గట్టిగా ఉంటుంది. దాన్నే కొనవే" అని 'స్వార్థం' కొంత కలిపిన సలహాను ఇచ్చింది అన్నపూర్ణ.

కమలకళ్ళు మెర్క్యురీలా మెరిసాయి. "తాళం ఉందా!" నవ్వు జారిపోయింది. ఆ తాళం తీసే అవకాశం ఉంటే... కథల పుస్తకం... చిల్లర డబ్బులు... ఏవేవో ఊహలు. అమ్మ సలహా తన ఎత్తుగడకు ఒడిసినట్టు మైనకోట అనుకొంది – యువరాణిలా – పదమూడేండ్ల కమల.

* * *

సాయంకాలం తరువాత – కమల పుస్తకం కొంది. కొన్నానన్న గర్వంతో మనసు ఎగిరి గంతేసింది. ఆ ఉత్సాహంలో – కమల పెంపరాకే మనసు చేసుకుని–పుస్తకం పుటలు ఆత్రుతగా తిరగవేస్తోంది. ఉండి ఉండి ఆ అమ్మాయి కళ్ళు మెరుస్తున్నాయి. ఏవో 'ఊహ' మనసు చుట్టూ సుడిపోదలా అలుకుపోయింది... కనిపించింది రత్నాల (బొమ్మల) నెక్లెస్ ఇది నా మెళ్ళో ఉంటేనో... కళ్ళల్లో కలలు కంది... నెక్లెస్ వివరాలు చదివింది. ఆశ్చర్యపోయింది. అక్షరాలు నాలుగు తప్పులు దగులుతున్నాయేమో! అన్న భ్రాంతి కలిగింది. ఎన్నిమార్లు చదివినా– ఏడు రూపాయలే వెల. నిజానికి అక్కడ ఉన్నది అంతే. కాని–కాకినాడలో – తాయారమ్మ– నెక్లెస్ మూడు వందలు అయిందంట! మరి ఇక్కడ ఏడు రూపాయలనే ఉంది! అబద్ధాలమారి. తాయారమ్మ కల్లలాడిందన్న మాట...... పోపుల పెట్టెలోని — మిగిలిన డబ్బులు గలగలా నవ్వుతూ–కమల కలగంటూ ఖంగ్ ఖంగ్‌మని ధరశాస్త్రం చేశాయి. దాంతో ఆ చిన్నబుర్రలో ఆలోచనలు అనంతంగా వచ్చిపోతున్నాయి ఆ మిగిలిన చిల్లరకు – జాగ్రత్తగా మరికొంత చేరిస్తే – ఏడూ భర్తీ అవుతాయి... తరువాత నెక్లెస్ కొనుక్కోవచ్చు... ఇక్కడ కొంగు......

కాకినాడలో ...... ఊహాలు ఉయ్యాలలు ఊగుతున్నాయి.

మర్నాటినుంచి 'ఐస్ ఫ్రూట్'లకు కమల నోరు కట్టుబడిపోయింది. కొనుక్కోమని నాన్న యిస్తున్నవి కూడా — దినుసులు కొనగా మిగిలినవాటితోబాటు అడుగుల సీనారేకుల పోపుల పెట్టెలో భద్రపరచి— తాళం మొలకు కట్టుకుంటోంది.

* * *

గోదావరి ప్రాంతీయులు ఎదురు చూస్తున్న పుష్కరం వచ్చింది. యాత్రికులు వేనకువేలు వచ్చి స్నానాదులు చేస్తున్నారు. బ్రాహ్మణులకు — పుష్పగిరి రేవులో ఊపిరిసలుపని పని. చేతినిండిన డబ్బు. సోమయాజులు, రాత్రివేళల్లో కూడా రేవులోనే ఉంటున్నాడు. వేళకువచ్చి— అల్పాహారాన్ని పుచ్చుకుని— బత్తెం డబ్బులు ఇస్తూ — మధ్యాహ్నంపూట పోస్టాఫీసుకు వెడుతూ మిగిలిన కాలమంతా రేవులోనే గడపేస్తున్నాడు

అన్నపూర్ణలో— ఇటువంటి సదవకాశాన్ని తనది కాకుండా చేసిన కమలంటే కోపం ముంచుకొచ్చింది. ఇంకెంతలే- మహా ఉంటే వారంరోజులు — ! అని- తనను తాను సంబాళించుకొనేది.

పుష్కరాల హడావుడి తగ్గింది. కమల— కాకినాడకు వెళ్ళటానికి యింక నాలుగు రోజులుంది.

ఒనాటి మధ్యాహ్నం. సోమయాజులు రేవుకు వెళ్ళాడు. అన్నపూర్ణ పురాణ కాలక్షేపానికి వెళ్ళింది ఇదేమంచి తరుణం అనుకుంది కమల. పోపుల పెట్టె తాళం తీసింది. ఐదుగదులలో సామాను ఉన్నాయి. ఆవదానిలో — ఎండు మిర్చి పైపైన ఉన్నాయి. వానిని తీసింది. తర్వాత వత్తుల దూది తీసింది. తరువాత రిబ్బను ఆ అడుగున వత్తైన దూదిపరుపుపైన— చిల్లరడబ్బులు హాయిగా నిద్రిస్తున్నాయి. కమల వానిని మేల్కొల్పింది. ఖంగ్ ఖంగ్ న బద్ధకం విరచుకుని లేచాయి. కమల లెక్కించింది. లెక్కకు తేలింది నాలుగున్నర. కమలకు ఆశ్చర్యం — సంతోషం — విచారం ఒకటి తర్వాత ఒకటి వచ్చాయి.

అంతడబ్బు తను కూడబెట్టగలిగాననే ఆశ్చర్యం — సంతోషం; అనుకున్నదానికి ఇంకా ఎనిమిదణాలు తక్కువని— విచారం— ఆ సంతోష విచారాల మధ్య తిరిగి తిరిగి లెక్క పెడుతుంది.

తలుపు కిర్రుమంది. గిర్రున తిరిగింది కమల తల.

“అమ్మా! కమలా! ఏంచేస్తున్నావే. ఒళ్ళుతిప్పాగా ఉంది. చిన్న అల్లం ముక్క ఉంటే యివ్వు” అంటూ లోనికి వచ్చాడు. సోమయాజులు.

కమలఒళ్ళు ఝల్లుమంది. ఏంచేయడానికీ

## బహుమతిపొందిన కార్టూన



చిత్రకారుడు: ముండవల్లి రామారావు, పర్లాకిమిడి.

మనసుకు స్ఫురించలేదు. భయంతో గుండె దడదడా కొట్టుకోవడం ప్రారంభించింది. మొహం వెలవెలపోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. 'అమ్మో! నాన్న యిటే వస్తున్నారు' వణుకు పట్టుకుంది.

సోమయాజులు దగ్గరగా వచ్చాడు.

కమలకు మరీ భయం వేసింది ఆ భయంలో ఆమె చేతి గుప్పిటపట్టు సడిలిపోయింది. డబ్బులు గల్లున శబ్దంచేసి గచ్చుపైపడ్డాయి.

సోమయాజులు ఆదరిపడ్డాడు. ఆశ్చర్యంతో చూచాడు. నేలపై చెల్లాచెదురుగా పడివున్న చిల్లరమధ్య తెల్లని సీనారేకుల పెట్టె—నీలాకాశంలో తారలనడుమనున్న తారాపతిలా—వెన్నెలనవ్వు వొలకపోస్తుంది. అతనికి అంతా అర్థమైంది......కోపంతో కమలను చెంపకాయకొట్టాడు.

కమల భోరునవిడ్చేసింది. 'నాన్నగారూ' అని వెక్కి వెక్కి ఏడుస్తూ అతనిఒడిలో ఒరిగిపోయింది. సోమయాజులుమనస్సు చివుక్కుమంది. కమలను బుజ్జగించి—ఎందుకిలా చేశావు అన్నాడు. తనదాపరికాన్ని గురించి కమల ఏడుస్తునే చెప్పింది. ఇంకెప్పుడూ చేయనండీ అంటూ అతన్ని కావలించుకుంది. కమల మాటలు వినేసరికి—సోమయాజులకి కడుపు పగిలేలా నవ్వువచ్చింది.

“ఓసి వెర్రిబాగుల్దానా! అది గిల్టునగలే. సంవత్సరానికిముందే బొగ్గయిపోతాయి. అందుకే—మీ అమ్మబుద్ధి నీకుపుడతా. చూడు కమలా! డబ్బును పొదుపుచేస్తే— నేను ఎందుకు కోప్పడతాను! మీ అమ్మ సంగతి నీకు తెలీదులే. అదిలేదు ఇదిలేదు అని చీటికిమాటికి నా ప్రాణంతీసేది. పోని నా చేతిలో లేనపుడు పస్తుపెట్టేది కాని—ఒక్క కానీతీసి ఆదుకునేది కాదు — అందుకు. ఏ వకేసరి-అమ్మవచ్చిందంటేనిన్నూ నన్నూ ఆడిపోస్తుంది. ఊరుకో” పంచెతో కూతురు కన్నీళ్ళు తుడుస్తూ బుజ్జగింపుగా అన్నాడు.

సోమయాజులకో భయం. తొందరలో కమలపై చేయిచేసుకున్నాడు. ఏడుస్తుంది. ఇంతలో భార్యవస్తే—కమలదాపరికం తెలిసి ఎక్కడ తనపై విరుచుకుపడుతుందో అని.

ఆనాటి సాయంకాలం—

కమల స్వహస్తంతో—అన్నపూర్ణ సమక్షంలో—ఇచ్చిన గదుల పెట్టెను సోమయాజులు ప్రేమాదరాభిమానములతో అవనతశిరస్కుడై గ్రహించి పెద్ద పెద్ద అంగలతో పుష్పగిరిరేవుకు బయలుదేరాడు.

అన్నపూర్ణ అయోమయంగా చూచింది.

కమల భావగర్భితంగా నవ్వుతుంది.

సోమయాజులు — పోపుల పెట్టెను చూస్తుంటే తనలో కలిగిన మార్పు గుర్తొస్తుంది 'నిజానికి భార్యదాపరికం బైటపడేవరకూ తను ఒక్క కానీ నిలవ వేసి ఎరుగడు. ఆమె గుండీ లాక్కున్న డబ్బును 'సేవింగ్స్'లో వేసినప్పట్నుంచి— కొద్ది కొద్దిగా వెనుక వేయడం మొదలుపెట్టాడు. పుష్కరాలు వచ్చాయి. స్నానాదులు చేయించడంలో డబ్బు దండిగా వచ్చింది. ఆ సమయంలో రోజుకి రెండురూపాయల పైన పొదుపుచేశాడు'...తనను మేల్కొల్పిన పెట్టెను గోదావరినదిలో పారవేయడమంటే కొద్దిగ బాధ అనిపించింది అతనికి.

పుష్పగిరిరేవుకు చేరుకున్నాడు.

పోపులపెట్టె—పొదుపుపెట్టె—సీనారేకుల గదులపెట్టె—పావన గోదావరిలో—చేసిన పాపానికి నిష్కృతిగా సోమయాజులు గారి వేదోక్త మంత్రపఠనంతో—పవిత్ర బ్రాహ్మణుని చేతులతో— బుడుంగున మునిగి—మూడు మునకలు వేసి—కడుపార జలమున్ గ్రోలి— గోదావరీ నదీమతల్లి గర్భంలో—లీనమై పోయింది.

సోమయాజుల నేత్రాలనుండి—ఆనంద బాష్పాలు రెండు రాలాయి. ★